# అల్లాఉద్దీన్ సినిమాద్భుతం

## చలనచిత్ర పోకడల విశ్లేషణ




డా. నాగసూరి వేణుగోపాల్

# Allauddin Cinemadbhutam

Chalanachitra Pokadala Visleshana

(An anthology of analitical articles pertaining to Telugu films)

By

**Dr. Nagasuri Venugopal**

© Author

May 2021

No. of Copies : 500

Price : Rs.125/-

Published by & for copies

Nagasuri Academi of Media & Science

B-517, Villa Heights, Brahmanvadi, Begumpet

Hyderabad - 500 016

venunagasuri@gmail.com 9440732392

Copies can also be had at :

G. Malyadri, **Vijnana Prachuranalu**

162, Vijayalakshmi Nagar, **Nellore-524 004. A.P.**

Mobile : 9440503061

**Navodaya Book House,** Opp. Metro pillar 14,

Kachiguda Crossroads, **HYDERABAD-500 027.**

Phone : 040-24652387

e- book

available at Kinege

Cover page : artistrameshch@gmail.com

Bookmaking : Damaraju Nagalakshmi

Printed :

Sri Sarada Printers, Hyderabad

# విషయసూచిక


i. *సినిమాల మీద సీరియస్ విమర్శ మరింత రావాలి* – *ప్రొ.* **పి.విజయలక్ష్మి** *ix*

ii. *సమకాలీన సినిమాపై సమగ్ర విశ్లేషణ* – **హెచ్. రమేష్ బాబు** *xi*

iii. *విన్నపం* – *డా.* **నాగసూరి వేణుగోపాల్** *xix*

1. అల్లాఉద్దీన్ **సినిమాద్భుతం!** ... 23
2. మహానటి సినిమా విషయంలో మీడియా, సోషల్ మీడియా 27
3. ఈ పోకడల్లోని అంతరార్థం ఏమిటి? ... 32
4. సర్వసమర్థులు కాసింత ఆలోచించాలి! ... 37
5. హాస్యమే... అయినా ఎంత తేడా? ... 41
6. చెడు వినకు! చెడు చూడకు!! చెడు చెప్పకు!!! ... 45
7. మాకు కాసులు వస్తే చాలు! ... 48
8. వాణిజ్య దృష్టి వికటిస్తే... ... 51
9. మంచిదే కానియ్యండి...! ... 54
10. నిజం చెప్పాలనే నీతిలో సినిమానా? ... 57
11. ప్రేక్షకుడి విజ్ఞత! ... 60
12. సినిమాను దెబ్బ తీస్తున్నదెవరు? ... 63
13. అశ్లీలత తెర నుంచి ... ... 66
14. తెరపై సాంకేతిక విప్లవం ... 69

| | | | |
|---|---|---|---|
| 15. | మౌనప్రచారం ... కెమెరా ప్రయోగం | ... | 72 |
| 16. | గొలుసు నవలలా సాగిన చిరంజీవి రాజకీయం | ... | 76 |
| 17. | ఎన్నికలకు, సినిమాలకు ఎంత పోలిక? | ... | 81 |
| 18. | విమర్శలను సినిమా స్వీకరించదా...? | ... | 85 |
| 19. | తెలుగుకు విశేషరూపం ఎన్టీఆర్ | ... | 88 |
| 20. | అపురూపమైన అమ్మ కథలు | ... | 92 |
| 21. | సినిమా వాళ్ళకే కాదు, మనకూ ఈ జబ్బు! | ... | 95 |
| 22. | స్క్రీన్ పత్రిక అదృశ్యం | ... | 97 |
| 23. | నవ్విపోదురుగాక! | ... | 100 |
| 24. | వార్తల్లో బాలకృష్ణ | ... | 104 |
| 25. | మారిన సినిమా రంగపు స్వరూపం! | ... | 107 |
| 26. | ఏ మూసలేని సినిమాకవి దాశరథి కృష్ణమాచార్య | ... | 110 |
| 27. | సినీ గీతార్ణవంలో వేటూరి సప్తపది | ... | 117 |
| | రచయిత వివరాలు | ... | 142 |

# అల్లాఉద్దీన్ సినిమాద్భుతం!

"ప్రతి సినిమాలో హీరో బి.ఎ. చదువుతాడు. అందువల్ల నేను బి.ఎ. ఎందుకు చదవకూడదు? – అనిపించి బి.ఎ.లో చేరా ..."

– సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారి ఒకాయన తన చదువు గురించి చెప్పుకుంటూ అలా వివరించారు. ఆ పరిచయం సూర్య దినపత్రిక ఆదివారం అనుబంధంలో ప్రచురితమైంది.

"...బియ్యం అమ్మడంలో ఏమి సందేశం ఉంది? కందిపప్పు అమ్మడంలో ఏమి సందేశం ఉంటుంది? సినిమా నిర్మాణం కూడా అంతే ... సందేశాలు ఎందుకుంటాయి ..."

–ఇలా ఒక ప్రముఖ నటుడు ఆకాశవాణి పరిచయంలో కొన్ని రోజుల క్రితం జవాబుగా పేర్కొన్నారు. నిజానికి చాలా వాస్తవిక దృక్పథంతో అపోహలను పటాపంచలు చేస్తూ చెప్పిన జవాబు ఇది. ఎంతోకాలంగా వినోద పరిశ్రమను పరిశీలించిన నటుడిగా ఈ అభిప్రాయం చెప్పారు. నిజానికి సినిమా నిర్మాణం అలాగే సాగుతూ ఉండవచ్చు. అందువల్లనే కావచ్చు– చాలామంది నటులు సైతం సినిమా చూసి చెడిపోతారని నమ్మలేమని ఎన్నోసార్లు చెప్పారు. అంటే – సినిమారంగం తమ నుంచి సందేశం తీసుకోవద్దని పరోక్షంగానో, ప్రత్యక్షంగానో చెప్పడం కావచ్చు. ఎందుకంటే ఆ సినిమా ఉద్దేశ్యం కూడా సందేశం కాకపోవచ్చు!



# **మహానటి** సినిమా విషయంలో మీడియా, సోషల్ మీడియా

**న**టి సావిత్రి నటనా జీవితం - మహానటి  సినిమా గురించి చర్చించడమంటే ఆరు దశాబ్దాల కాలపరిణామం గురించి అవలోకించడం! సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా ఇక్కడ కీలకమైన మజిలీలుగా పరిశీలించాలి. ఎన్టీరామారావు మీద పరిశోధన చేస్తున్న మిత్రుడు ఒక పరిశీలన చెప్పారు ఇటీవల. సావిత్రి ప్రభ ఏ స్థాయిలో ఉండేదంటే - ఏదో ఒక రకంగా అక్కినేని వారు ఎన్టీయారు - సావిత్రి కలసి నటించకుండా ప్రయత్నించేవారట. కనుక ఎంతోమంది కొత్త కథానాయికలు - కృష్ణకుమారి, దేవిక, సరోజాదేవి వంటివారు రామారావుతో పరిచయమయ్యేవారని చెప్పారు. కానీ ప్రస్తుతం వివిధ మాధ్యమాలు ఎలా ప్రజలతో కలసిపోయాయి, ఏ రకమైన ఫలితాలు ఇచ్చాయి అన్న విషయాలను మాత్రమే నటి మహానటి నేపథ్యంలో చూద్దాం.

అరవయ్యేళ్ళ క్రితం సినిమారంగ ప్రవేశం చేసిన సావిత్రి (ఫోటో పైన ఉంది) పది, పదిహేను సంవత్సరాలు వెలుగు వెలిగారు. అప్పటి తెలుగు ప్రాంతాల్లో కొన్ని సినిమా పత్రికలు మాత్రమే అందుబాటులో ఉండేవి. కొంత తీరిక, ఎంతో శ్రద్ధ కలిగిన రోజులవి. **తరగతి పుస్తకాలనే కాదు విజయచిత్ర, సినిమారంగం పత్రికలను కూడా చదివి, గుర్తుపెట్టుకుని పాత సంచికలు దాచుకున్న కాలం**



# సర్వసమర్థులూ... కాసింత ఆలోచించాలి!

**ఒ**కటికన్నా రెండు మిన్న – అనే క్లూ యిచ్చి చాలా సంచలనం రేపారు శ్రీశ్రీ. ఆయన జ్యోతి మాసపత్రికలో పజిల్ నిర్వహిస్తూ ఒక ఆంగ్ల సామెత ఆధారంగా ఈ చిక్కుముడి ఇచ్చారు. *టు హెడ్స్ ఆర్ బెటర్ దేన్ వన్* అనే ఆంగ్ల వాక్యం మూలంగా తల అనే పదానికి క్లూ అలా యిచ్చారు. అప్పట్లో యిది చాలా పెద్ద చర్చకు కారణమయ్యింది.

అంటే ఒక బుర్ర కన్నా రెండు బుర్రలు మెరుగని తాత్పర్యం. మరి సినిమా రంగంలో చాలామంది అలా భావించారా? కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, సంగీతం, నిర్మాణం, గానం... యిలా చాలా వాటికి ఒకే పేరు కనబడుతుంది. సర్వకళల్లో సమర్థులు కొందరు వుండవచ్చు. కానీ అన్నిటిని మీదేసుకుంటే ఎలా?

“కేవలం డైరెక్షన్ చేద్దామని మ్యూజిక్ చేయలేదు.. **అన్నీ ఒకేసారి కాకుండా సక్సెస్ కొట్టాలనే కసితో కేవలం డైరెక్షన్ మాత్రమే చేయాలనుకున్నాను.** కానీ ఒక్క డైరెక్షన్ మీదనే కాన్సెంట్రేషన్ చేద్దామని మ్యూజిక్ చేయలేదు...” ఇది సినిమా దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి (చిత్రం ఈ పేజి పైభాగంలో ఉంది) వ్యక్తం చేసిన అభిప్రాయం. కొన్ని సంవత్సరాల క్రితం చాలా విజయవంతంగా సినిమాలు నిర్మించారు. శుభలగ్నం వంటి వైవిధ్యమున్న కథను తయారుచేసుకున్నారు. చాలావరకు తన చిత్రాలకు తనే సంగీతం అందించారు. ఇంతవరకు బాగానే



# చెడు వినకు !
# చెడు చూడకు !! చెడు చెప్పకు !!!

"తెలుగు పత్రికల వాళ్ళు చాలా  మంచివాళ్ళండి... ఏది పడితే అది రాయరు... గాసిప్స్ వుండవు..." వంటి వ్యాఖ్యానాలు సినీ నటీనటులు – ముఖ్యంగా పరభాషా హీరోయిన్స్ అపుడపుడూ అంటూ ఉంటారు. కరచాలనం చేసుకుంటే కౌగలించుకున్నట్టు, కౌగలించుకుంటే మరేదో అయినట్టు మసాలా తగిలించి మరీ సినీ పత్రికలు రాస్తుంటాయని ఇతర భాషా పత్రికల మీద చవాకులు తగిలిస్తూ వుంటారు. ఇది మంచి పద్ధతే! వదంతులు ప్రచారం కావాల్సిన అవసరం లేదు.  ఆరోగ్యం కూడా కాదు.

అదే సమయంలో అంతా మంచిదే... ఆల్ యీజ్ వెల్ అంటూ "చెడు వినకు, చెడు చూడకు, చెడు చెప్పకు" లాగా వుంటే మంచిదా? ఆ మధ్య ఐశ్వర్యరాయ్ విషయంలో వివేక్ ఒబెరాయ్‌తో గొడవపడి సల్మాన్‌ఖాన్ వార్తల్లోకెక్కాడు. అంతకుముందు కూడా పలు సందర్భాలలో కూడా సంచలనాలు సృష్టించాడు. పలు రకాల విమర్శలు  వచ్చాయి. రకరకాల వ్యాఖ్యానాలు వచ్చాయి. అతనెందుకు అలా ప్రవర్తిస్తున్నాడో అతని నేపథ్యం స్పృశిస్తూ మంచి విశ్లేషణలు వచ్చాయి. ఇది ఆసక్తికరమైన సమాచారం కూడా! ఇందులో తప్పేం లేదు.

# మంచిదే కానియ్యండి...!

టీవీ ఛానళ్ళ ప్రచారం లేకుండా నేడు సినిమాల గురించి ఊహించలేం. సినిమా విడుదలకు ముందూ, తర్వాతా ప్రతి ఛానల్‌లోనూ పలురకాలుగా ఆ సినిమా సరుకు వాడుతున్నారు. ప్రకటనగానో, పాటగానో, కోరిన దృశ్యంగానో ఆ సినిమా పేరుతో ముఖాముఖి గానో, ప్రేక్షకుల అభిప్రాయాలు గానో ఆ సినిమాకు సంబంధించిన భాగాలు చాలా తరుచుగా వినియోగిస్తున్నారు. ఏ సమయంలో ఏ ఛానల్ చూసినా ఆ వారంలో విడుదల అయిన సినిమా కబుర్లు మాత్రం తప్పవు.

సినిమాలు చాలా బాగా పండినవనుకున్న గీతాలు, దృశ్యాలు, సంభాషణలు వగైరాలు జతచేసి ఈ ప్రకటనలు వంటి కార్యక్రమాలు వండుతారు. వాటినే పదే పదే అదే ఛానళ్ళలో చూపుతుంటారు. వీటి ఆధారంగా సినిమా స్థాయి ఏమిటో లెక్కగట్టడం పెద్ద కష్టం కాదు. నిజానికి అలా బేరీజు వేసుకున్న స్థాయి కంటే సినిమా తక్కువగానే ఉంటుంది. ఎందుకంటే మంచివి అనుకున్న అంశాలతోనే ప్రకటనలు తయారవుతాయి కనుక.

ప్రచారం సినిమాను నడిపిస్తుందని చాలామంది అనుకుంటారు. సినిమా బావున్నప్పుడు ఈ ప్రచారం లాభదాయకం. కానీ అన్ని సినిమాల విషయంలో ఇది వాస్తవం అవుతున్నదా? ఉదాహరణకు 2003లో విడుదలయిన చిత్రాల



# సినిమాను దెబ్బ తీస్తున్నదెవరు?

సినిమాను దెబ్బతీస్తున్నదెవరు? ఈ దిశగా చర్చలు నిరంతరంగా సాగుతున్నాయి. కొత్త సినిమా భారీ స్థాయిలో విడుదలయినపుడు ఈ చర్చ మరింత తరచుగా టీవీ ఛానల్స్‌లో జరుగుతోంది. సినిమాను రక్షించమని పలువురు సినిమా ప్రముఖులు బుల్లితెర ద్వారా కోరుతూ వుంటారు. ఛానళ్ళు కూడా ఈ అంశం మీద చర్చలు విరివిగా ప్రసారం చేస్తూ వుంటాయి. మరోవైపు సినిమా టీవీ కారణంగా దెబ్బతిందని విశ్లేషణలు వస్తూ వుంటాయి. నిజానికి టీవీ నుంచి పోటీ తట్టుకోవాలని పాశ్చాత్య దేశాల్లో సినిమా రూపకల్పనలో మార్పు వచ్చింది. రెండింటికీ తేడా తెర వైశాల్యం. కేవలం ఈ తేడావల్ల ముందుకు సాగాలని హాలీవుడ్ ప్రయత్నాలు చేసింది. పెద్ద ఏనుగు మన మీదకు వస్తున్నట్టు సినిమాలో చూసినపుడు మన అనుభూతి ఎలా వుంటుంది? అదే దృశ్యం బుల్లితెర మీద మనం చూసినపుడు కలిగే స్పందన ఎలా వుంటుంది? ఈ తేడాను గమనించే టీవీని వదిలి వెండితెరకు వీక్షకులను రప్పించే రీతిలో హాలీవుడ్ సినిమాలను రూపొందిస్తున్నారు. గత దశాబ్దంలో డబ్బింగు ఇంగ్లీషు సినిమాలు ఇక్కడ విజయం పొందడానికి కారణం ఇదే!

దీనికి సంబంధించి మరికొన్ని విషయాలు మాటాడుకునే ముందు – కొన్ని ఆసక్తికరమైన సంగతులున్నాయి. సినిమా మూకీగా మొదలై టాకీగా మారింది.



# తెరపై సాంకేతిక విప్లవం

సినిమా తెరను 'బిగ్ స్క్రీన్' అని వాడటం పరిపాటి. అదే తెలుగులో 'వెండితెర' అని వాడుతున్నారు. టెలివిజన్ రావడంతో దాని తెర చిన్నది కనుక 'స్మాల్‌స్క్రీన్' అని పిలవడం మొదలైంది. తెలుగులో దాన్నే 'బుల్లితెర' అని వాడటం స్థిరపడింది. బిగ్‌స్క్రీన్, స్మాల్ స్క్రీన్ అనే పదాలు హాయిగా వున్నా – వెండితెర అనేపదం ముందు బుల్లితెర అనేది వెలవెలపోయినట్టు వుండేది. దీనికి గతంలో బుల్లితెర మీద వుండే చిన్న చూపు కారణం. కానీ నేడు పరిస్థితి మారింది.

పదేళ్ళ క్రితం సంభాషణ ఎలా వుండేది? అది పాత సినిమా కదా తెలియదు, వాళ్ళు పాత యాక్టర్లు మేము గుర్తుపట్టలేకపోయాం – అని వినబడేది. అలాగే ఊర్లో కొత్త సినిమాలు, పాత సినిమాలు రెండూ ఆడటం దశాబ్దం క్రితం నాటి మాట. ఏ సినిమాకి వెళ్ళాలని తరాల మధ్య అంతరం వున్నవారు వాదించుకోవడం కూడా పరిపాటే! ఇపుడు గమనించండి ఉపగ్రహ ఛానళ్ళు, కేబుల్ టీవీ వచ్చాక – పాత సినిమాలు వేయడం తప్పనిసరి. అన్ని కొత్త సినిమాలు లేకపోవడం ఒక కారణం కాగా, పాత సినిమాలు చూడాలనుకునే వారు కూడా సంఖ్యాపరంగా బాగా వుండడం మరో కారణం. దాంతో పాత సినిమాలకు టీవీ రాక కొత్త జీవం వచ్చింది. అలనాటి నటి వాణిశ్రీ ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నట్టు టీవీ కారణంగా పాత తారలు ఈ తరానికి పరిచయం కావటమే కాదు, వారికి మార్కెట్ కూడా పెరిగింది.



# గొలుసు నవలలా సాగిన చిరంజీవి రాజకీయం

ఎన్నికలలో చిరంజీవి ఘనంగా ఓడిపోయినా వార్తలలో ప్రధాన వ్యక్తిగానే కొనసాగుతున్నారు. దాదాపు రెండు సంవత్సరాలుగా ఈ ప్రచార ప్రస్థానం నడుస్తోంది. మీడియా ఒక వాహకంగా రాజకీయాన్ని రవాణా చేస్తూ వుంటుంది. అది గాలివాటం వంటిది కూడా! దిశ గమనించి తెడ్డు వేయగలిగినవాడు తప్పక లాభపడతాడు. పార్టీ పెడుతున్నట్టు చాలాకాలం ఊరించి పార్టీ ప్రకటించి దేశవ్యాప్తంగా ఆసక్తి రేపి, ఘోరంగా దెబ్బతిన్న చిరంజీవి ప్రస్థానం (ఫోటో ఈ వ్యాసం పైన) మీడియాపరంగా కూడా మంచి అధ్యయన అంశం.

**మీడియా ఒక కుంభాకార కటకంలా పనిచేస్తుంది. మంచి అయినా చెడు అయినా మోతాదు మించి చూపడం దాని లక్షణం! ప్రమోదమే కాదు, ప్రమాదం కూడా కల్గించగలదు.** ఎన్.టి.రామారావు రాజకీయాలలో ప్రవేశిస్తున్నట్టు ప్రకటించగానే మీడియా ఉవ్వెత్తున ప్రచారం చేసింది. ఎవరికివారు పోటీపడ్డారు. అయితే ఎన్టీ రామారావు ప్రకాశం పంతులు గురించి నోరు జారిన మరుక్షణమే – అంతవరకు జై కొట్టిన మీడియా మరింత గట్టిగా ఖండించింది. దీన్ని నాయకులు గమనించాలి. మరో విషయం కూడా ఉంది. సినిమా జర్నలిజం అంతా పొగడ్తలకే మిగిలిపోయింది. లేదంటే తలా తోక లేని వదంతులు నేటి ప్రచారంగా గిరికీలు కొడ్తూ ఉంటాయి. అందువల్ల సినిమా తారలు మామూలుగా మీడియా విమర్శలు




# విమర్శలను సినిమా స్వీకరించదా...?

**ఇ**డ్లీ విశ్వనాథ్ అనే పేరును గమనిస్తే పూరీ జగన్నాథ్ అనే పేరు స్ఫురించవచ్చు.  నేనింతే సినిమాలో పూరీ జగన్నాథ్ తన పేరుతో చమత్కారం చేసుకున్నాడు. సినిమా రంగంలోని పోకడలను ఎంతో కొంత చిత్రించడానికి ప్రయత్నించాడు పూరీ జగన్నాథ్ ఆ సినిమాలో! ఈ సినిమా జయమా, అపజయమా అనే విషయం పక్కనబెడదాం. నిజానికి అది లో బడ్జెట్ సినిమా కనుక గొప్ప విజయం సాధించకపోయినా నష్టం పెద్దగా వచ్చే అవకాశం లేదు. ఈ సినిమా తర్వాత ఆ కోవలో మరో చిత్రం తెలుగులో రాలేదు.

*రక్తచరిత్ర-1, 2* లతో సంచలన వార్తలలో నిండిన రాంగోపాల్ వర్మ తర్వాత తన ఆత్మకథ రాసుకుని మరింత సంచలనం సృష్టించాడు. *రక్తచరిత్ర* సినిమాలకు పూర్తి విభిన్నమైనది. అయితే ఈ అప్పలరాజు తనకంటే ఐదేళ్ళు పెద్ద అని వర్మ ప్రకటించుకున్నాడు. అందువల్ల ఈ సినిమా ఆయన ఆత్మకథకు మరోరకమైన వ్యక్తీకరణ కావచ్చు.

వార్తా ఛానళ్ళ వ్యవహారాల ఆధారంగా రణ్ హిందీ సినిమా తీసిన రాంగోపాల్‌వర్మ ఇపుడు సినిమా రంగం మీద వ్యంగ్యబాణాలు విసిరాడు. ఇతరుల మీద ఛలోక్తులు వేసేముందు తన మీద కూడా వేసుకుంటే మంచిదనే పాత విధానాన్నే వర్మ ఇందులో పాటించాడు. ఒక పాటలో తెలుగు దర్శకులు అందరి




# సినిమా వాళ్ళకే కాదు, మనకూ ఈ జబ్బు!

సినిమా వాళ్ళకి ఒక జబ్బు ఉంటుంది – అనే శీర్షికలో రంగనాయకమ్మ రాసిన వ్యాసం ప్రచురించి చాలా మంచి పని చేశారు. అరశతాబ్దం నుంచి ఈ స్వర్గసీమ సినిమా గురించి చాలా సందర్భాలలో, చాలా మంది చర్చించడం మనకు తెలుసు! బిఎన్‌రెడ్డి దర్శకత్వ ప్రతిభ, భానుమతి గానం, నటన; నాగయ్య సామర్థ్యం, రజనిగారి సంగీత వరుసలు... ఇలా చాలా చోట్ల స్వర్గ సీమ గురించి ప్రస్తుతిస్తారు. కానీ కథా వస్తువు ఇలా ఉందనే చర్చ ఈ పాతిక, ముప్పయ్యేళ్ళతో జరిగినట్టు కనబడలేదు. అంతకు ముందు జరిగిందేమో నాకు తెలియదు.

స్వర్గసీమ అనబడే గొప్ప సినిమాలో కథావస్తువు ఇంత అర్థరహితంగా ఉందా? అనే సందేహం భయంకరంగా అందోళన కలిగిస్తున్నది! అందరూ గొప్పది అంటున్నారు – మనం కూడా అందాం. అందరూ ఆలోచించకుండా చూస్తున్నారు – మనం కూడా అలాగే చూద్దాం... అనే రీతిలో ఐదారు దశాబ్దాలు అప్రతిహతంగా సాగిపోవడం చాలా విచిత్రంగా ఉంది. దేన్ని అయినా దాని అసలు విలువతోనే చూడాలి. అలా చూడకపోవడం, చూడలేకపోవడం గురించి మనం చర్చించు కోవాలి. ఇలాంటి దృష్టి లేకుండా ఎందుకు మనం సాగిపోతున్నామో కూడా తర్కించుకోవాలి.

కొత్త పుస్తకాలు పక్కనపెట్టి ఈ పాత సినిమా చూశానని రంగనాయకమ్మ తన వ్యాసంలో పేర్కొన్నారు. నిజంగా మంచి పని చేశారు. **పుస్తకాలు మేధావులకు,**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Allauddin+Cinemadbhutam**

* * *